## నిప్పుల కుంపటిలా ఏపి

అమరావతి,ఆంధ్రప్రదేశ్ నిప్పుల కుంపటిలా మారింది. ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం బయటకు రావాలంటే జంకుతున్నారు. బుధవారం పల్నాడు జిల్లా కొప్పునూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తిరుపతి జిల్లాలోని మంగనెల్లూరులో 46, ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో 45.8 డిగ్రీలు, నంద్యాల జిల్లా బనగానపల్లె, నెల్లూరు జిల్లా మర్రిపాడులో 45.7 డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. చిత్తూరు జిల్లా కొత్తపల్లిలో 45.6, ప్రకాశం జిల్లా ఎంద్రవల్లిలో 45.5, కడప జిల్లా సింహాద్రిపురంలో 44.9, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 44.6 అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 44.5, కర్నూలు జిల్లా పంచలింగాలలో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది . రాష్ట్రంలోని 21 జిల్లాలో 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం విశేషం. రేపు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలోని 265 మండలాల్లో వడగాలులు (ఊజీతిబెబినీసప) వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# అగ్రనేత


TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :67 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 03-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## గుజరాత్ పెత్తనం..తెలంగాణ ఆత్మగౌరవం



హైదరాబాద్,మే2: తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. అదీ గుజరాత్ పెత్తనం ఏంటన్నదానిపైన. ఇటీవల ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నాగడ్డపై వచ్చి..నన్నే బెదరిస్తారా అంటూ హూంకరించారు. ఇకపోతే తెలంగాణలో బిజెపితో పరమాదం ఉందని గుర్తించిన రేవంత్ రెడ్డి దానిని ఎదుర్కొనేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. అందుకే ఢిల్లీ పోలీసుల కేసుతో బిజెపిని ఇరుకున పెట్టేందుకు ఘాటుగానే స్పందిస్తున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాష్టానికి ఏం చేస్తామనేదాన్ని ఆయన వెల్లడించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలు ఏమిటన్నది చెప్పబోతున్నారు. అలాగే బిజెపి పదేళ్లుగా తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డని ప్రచారం చేస్తున్నారు. అంతేగాకుండా 'గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరు ఇదని అన్నారు. కుట్రలకు పాల్పడుతున్న భాజపాకు నిజాం, రజాకార్లకు పట్టిన గతే పడుతుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగానే హెచ్చరిస్తున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జనజాతర సభలో, చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని లింగంపల్లిలో, మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లిలలో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. ఆయా చోట్లా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 'ఈ సారి జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆషామాషీవి కావు. గతంలోకంటే భిన్నమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. 400 సీట్లు గెలవడం ద్వారా రిజర్వేషన్లను ఎత్తివేసి అదానీ, అంబానీల కు దేశాన్ని అమ్మాలని భాజపా కుట్ర చేస్తోంది. ఊరూరా బీసీ, ఎస్సీ, ఎస్టీలను జాగృతం చేస్తున్నానని.. పగబట్టి నన్ను అత్యవసరంగా అరెస్టు చేయాలని దిల్లీలో కేసు పెట్టారు. ఒకవేళ నేను మాట్లాడింది తప్పయితే.. తెలంగాణకు చెందిన బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డిలు ఇక్కడి పోలీసు స్టేషన్లలో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. దిల్లీ పోలీసులతో మనల్ని భయపెట్టాలని చూస్తున్నారు. భాజపా నేతల వద్ద ఈడీ, ఐటీ, సీబీఐ ఉండొచ్చు. కానీ, నా దగ్గర నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలున్నారు. 50 లక్షల మంది తెలంగాణ యువత ఉన్నారని అంటూ తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. మోదీ ప్రధానిగా కాకుండా గుజరాత్ వ్యక్తిగా తెలంగాణకు వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు.. మనల్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు.. ఎన్నికల సమయంలో వస్తే ఈ ప్రాంతానికి ఏం ఇస్తారో.. ఏం చేస్తారో చెప్పాలి. వాళ్లు అవి చెప్పడం లేదు. గతంలో బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అన్నింటినీ పక్కన పెట్టారు. అయిదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని.. అయిదేళ్లయినా ఇవ్వలేదు. నేనూ స్వయంగా కలిసి పలు సమస్యలపై విన్నవించా. ప్రధాని వీటన్నింటిపై మాట్లాడతారని అనుకున్నా.. కానీ, మాట్లాడలేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నారు.. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే.. మేంతెచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయడమేనా? తెలంగాణ ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలి. పక్క ఊరతను మనల్ని అవమానిస్తే ఊరుకుంటామా? మనకు విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. ఊరందరం ఏకమవ్వాల్సిన సమయమిది. అంటూ ప్రచారంలో కొత్త ఎత్తుగడలను అందుకున్నారు. మోదీజీ.. ప్రధానిగా మీకు ప్రజలు బాధ్యతనిచ్చింది రేవంత్‌రెడ్డిని పోలీసు స్టేషన్‌లో వేయడానికేనా? ఆధిపత్యం చెలాయించి అన్యాయంగా రాజ్యాలు ఏలాలనుకుంటే నిజాం నవాబుకు ఏ గతి పట్టిందో కనుక్కోండి. రజాకార్లకు ఏ పరిస్థితి ఎదురైందో తెలుసుకోండి. రేవంత్‌ను అడ్డుకోవాలంటే దిల్లీలో కేసులు పెట్టి వారం రోజులు తీసుకుని వెళ్లండంటూ మోదీకి కేసీఆర్ చెప్పారేమోనని అనుమానం వస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ గాడిదగుడ్డును పంపించిన మోదీకి ఓట్లేద్దామా? అన్ని పథకాలు ఇచ్చిన కాంగ్రెస్‌కు వేద్దామా అని ఓటర్లను ప్రశ్నిస్తున్నారు. గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి పోటీ ఇది. తెలంగాణ పౌరుషం గెలుస్తుందో.. గుజరాత్ ఆధిపత్యం గెలుస్తుందో చూద్దాం. ఆ రాష్ట్రం నుంచి వచ్చి నా రాష్ట్రం నడిగడ్డ మీద ముఖ్యమంత్రిని బెదిరిస్తుంటే చూస్తూ తెలంగాణ సమాజం ఊరుకోదు. ఖబడ్దార్ ప్రధానమంత్రి గారూ..! నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తారా? నేనేం మాట్లాడాను.. రిజర్వేషన్లు రద్దు చేయవద్దని కోరా. రాజ్యాంగాన్ని మార్చవద్దన్నా. మీకు నచ్చితే నా మాట వినండి. నచ్చక పోతే రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెప్పి ఓట్లు అడగండని అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న సవాళ్లు ఇప్పుడు జనంలో బాగా నాటుకు పోతున్నాయి.

## మండుటెండలతో జనం ఉక్కిరిబిక్కిరి



ఆదిలాబాద్,మే2: భానుడి ఉగ్రరూపంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. గత వారం రోజుల కంటే ఉమ్మడి జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా ప్రజలు ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో ప్రజలు బయటకు రావాల్సి వస్తోంది. నేతలు కూడా అపసోపాలు పడుతున్నారు. ఈ క్రమంలో ఉదయం 9గంటల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. సాయంత్రం వరకూ వడగాల్పులు వీచడంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. రోజురోజుకు సూర్యుడు ప్రతాపంచూపడంతో రహదారులు సైతం నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బ సోకుతోంది. శరీర ఉష్ణోగ్రత పెరగడంతో తలనొప్పి వస్తోంది. నాడి వేగంగా కొట్టుకోవడం నాలుక ఎండి పోవడం శరీరంలో నీటి శాతం కోల్పోవడం, పాక్షిక, లేదా పూర్తిగా అపస్మారకం చేరడం వంటి లక్షణాలు కలిగి ఉంటే వడదెబ్బ సోకినట్లుగా గుర్తించవచ్చు. ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో తిరగటం, పని చేయడం, ఆడటం చేయరాదు. తప్పని పరిస్థితిల్లో వెళ్లాల్సి వస్తే తలపై టోపి, గొడుగు, తెల్లని వస్త్రం కప్పుకోవాలి. తెల్లని నూలు వస్త్రాలు మాత్రమే ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి ప్రారంభం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్‌లోనే ఈవిధంగా ఉంటే రానున్న మేలో ఏ విధంగా ఎండలు మండుతాయోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే వేసవి ప్రారంభంలోనే విపత్తుల నిర్వహణపై అధికారులతో పాలనాధికారి సమావేశం నిర్వహించి రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ నుంచి నివారణ చర్యలు, జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. రానురాను ఎండలు ముదరడంతో భూగర్భ జలాలు అడుగంటడంతో బోరుబావుల్లో నీటి మట్టం తగ్గుముఖం పడుతోంది. పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇక పొట్ట కూటి కోసం రెక్కలు ముక్కలు చేసుకునే కూలీలు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా శ్రమించడంతో వారు ప్రాణం మీదకు తెచ్చుకోవాల్సి వస్తోంది. వడదెబ్బపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని ప్రణాళిక రూపొందించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో మినహాయిస్తే మధ్యాహ్నం వేళల్లో వీలైనంత వరకు నీడ పట్టునే ఉంటే మంచిదన్న అభిప్రాయంతోపాటు ఏ గ్రామంలోనైనా వడదెబ్బతో మృతిచెందినా, ఇతర ఏ కారణంతో మరణించినా తక్షణమే వీఆర్‌ఏ సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఏగ్రామంలో నీటి సమస్య ఉంటే ఆయా గ్రామాల్లో నోడల్ అధికారిని భర్తీ చేసుకుని అతని ద్వారా ఆయా సమస్యలను తీర్చుకునేలా ప్రతి అవాసానికి వీఆర్‌ఏకు బాధ్యతలు అప్పగించారు. అయితే మంచినీటి ఎద్దడి నివారణ సమస్యలు కాస్తా పరిష్కారానికి చర్యలు చేపట్టినా, క్షేత్ర స్థాయిలో వడదెబ్బపై ప్రచారం పూర్తిగా చేపట్టడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించలేదు. ఇప్పటినుంచి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అడ్డుకట్టకు కృషి చేయాల్సిన అవసరం ఆయాశాఖల అధికారులపై ఎంతైనా ఉంది.

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్



నిజామాబాద్,మే2: బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కానీ నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ది వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని బాజిరెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భజలాలలు పెరిగాయ న్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్దాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని సూచించారు.

### ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు

హైదరాబాద్, ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ నిర్దిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు.ఎస్‌వోటీ బాలానగర్ టీం, కేపీహెచ్‌బీ పోలీసులు రేడియంట్

## అభివృద్ధిని చెప్పుకోలేక కాంగ్రెస్ నేతల వ్యక్తిగత ఆరోపణలు..



మక్తల్, మే2: ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కూడా ఆడబిడ్డనైన తనపై నోటికి వచ్చినట్లు తూలనాడడం భావ్యం కాదని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ మక్తల్ పట్టణంలో నిర్వహించిన రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి గురించి చెప్పుకునే అవకాశం లేక తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మాట్లాడే ముందు కాంగ్రెస్ నాయకులకు అమ్మ ఆలీ చెల్లి అనేవారు లేరా అని తమకు తాము ఆలోచించుకోవాలని బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఏ పార్టీ అభ్యర్థి అయినా రేపు గెలిపిస్తే ఏ అభివృద్ధి చేస్తారో చెప్పుకుంటారని కానీ కాంగ్రెస్ నాయకులకు ఏం చేయబోతున్నాము ఏం చేశామో చెప్పుకునే అవకాశం లేక తనపై నోటికొచ్చినట్లు దూషణలకు దిగుతున్నారని ఇంత దిగజారుడు రాజకీయం ఎన్నడూ చూడలేదని అన్నారు. పాలమూరు జిల్లాలో మంత్రిగా తాను చేసిన అభివృద్ధి తప్ప పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఐదేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు.మక్తల్ నుండి జిల్లా కేంద్రం నారాయణపేట మరో జిల్లా కేంద్రం గద్వాల కు వెళ్లే దుస్థితిలో ఉన్నాయని వాటి గురించి పట్టించుకునే ధ్యాస వారికి లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అదే సమయంలో ఐదేళ్లు ఎంపిగా పని చేసిన బిఆర్‌ఎస్ అభ్యర్థి చేసింది ఏమీ లేదని ఆ పార్టీకి కూడా ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. దేశ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని పాలమూరు అభివృద్ధి కోసం తనను ఎంపిగా గెలిపించాల్సిందిగా డీకే అరుణమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, వైస్ చైర్పర్సన్ బి. అఖిల రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, కర్ని లక్ష్మీ స్వామి, ఈసారి కౌసల్య నాగప్ప, కోల్పూర్ కొండయ్య, నాయకులు కర్ని స్వామి, దేవరింటి నరసింహారెడ్డి ,బి. రాజశేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, జి. బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## పాక్ నేతలు కాంగ్రెస్ కోసం ప్రార్థించాలి...



న్యూఢిల్లీ,యువరాజు (రాహుల్ గాంధీ)ను ప్రధానమంత్రిని చేసేందుకు పాక్ ఉవ్విళ్లూరుతోందని, తమాషా ఏమిటంటే ఇక్కడ కాంగ్రెస్ చచ్చిపోతోందని.. అక్కడ పాకిస్థాన్ ఏడుస్తోంది.. ఇప్పుడు పాక్ నేతలు కాంగ్రెస్ కోసం ప్రార్థించాలని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఇవాళ లోక్‌సభ మూడో దశ ఎన్నికలకు ముందు గుజరాత్‌లోని ఆనంద్ నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన ప్రధాని "నేడు భారతదేశంలో కాంగ్రెస్ బలహీనపడుతోందన్నారు. యువరాజు (రాహుల్ గాంధీ)ను ప్రధానమంత్రిని చేసేందుకు పాక్ ఉవ్విళ్లూరుతోంది.. పాకిస్థాన్?కు కాంగ్రెస్?కు మధ్య ఉన్న ఈ భాగస్వామ్యం ఇప్పుడు పూర్తిగా బట్టబయలైంది అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు.గత 60 ఏళ్లుగా బ్యాంకులను కాంగ్రెస్ కబ్జా చేసిందని అన్నారు. కాంగ్రెస్ యువరాజులు రాజ్యాంగాన్ని నుదిటిపై పెట్టుకుని నృత్యం చేస్తున్నారు.. మోడీ రాకముందు ఈ దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండేవారన్నారు. కాశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేయడానికి కాంగ్రెస్ అనుమతించలేదు.. ఆర్టికల్ 370 గోడలా కూర్చుంది. సర్దార్ పటేల్ భూమి నుంచి వచ్చిన నేను.. ఆర్టికల్ 370ని రద్దు చేశానని ఇక, కాశ్మీర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి, భారత రాజ్యాంగాన్ని అమలు చేశాను అని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు.

## ఈవీఎంలపై మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు!



న్యూఢిల్లీ,అవును... లోక్ సభ ఎన్నికల తొలి రెండు దశల పోలింగ్ శాతంపై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా ఈవీఎంల విశ్వసనీయతపై అనుమానాలు వస్తున్నాయని తెలిపారు.దేశంలో సుమారు పాతిక సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)ను ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. అయితే... ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారీ.. వాటి పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అనేకసార్లు పరీక్షించిన తర్వాతే వాటిని ఉపయోగంలోకి తెచ్చినప్పటికీ సందేహాలు ముగియడంలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మమతా బెనర్జీ ఈవీఎంలపై సంచలన వ్యాఖ్యలు చేశారు!అవును... లోక్ సభ ఎన్నికల తొలి రెండు దశల పోలింగ్ శాతంపై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా ఈవీఎంల విశ్వసనీయతపై అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. పశ్చిమ బెంగాల్ లో మే – 1న జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించిన సందర్భంగా మమత ఈ వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... తొలి రెండు దశల పోలింగ్ ముగిసినపుడు ఒక పోలింగ్ సంఖ్యను ప్రకటించిన అధికారులు.. ఆ తర్వాత ముందు ప్రకటించిన సంఖ్యకంటే ఏకంగా 5.75 శాతం పోలింగ్ పెరిగిందని ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రకటించడమేంటని మమతా బెనర్జీ ప్రశ్నించారు. ఇదే సమయంలో... బెంగాల్ లో బీజేపీకి ప్రతికూలంగా ఉన్న చోట్లలోనే పోలింగ్ శాతం పెరిగిందని తెలిపారు.ఈ విధంగా పోలింగ్ శాతం ఒక్కసారిగా గణనీయంగా పెరగడంతో ఈవీఎంల విశ్వసనీయతపై అనుమానాలు వస్తున్నాయని మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే క్రమంలో... ఎన్నికల్లో గెలవడానికి భారతీయ జనతాపార్టీ ఎంతకైనా దిగజారుతుందని ఆరోపించారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి.కాగా... భారత్ లో పలుసందర్భాల్లో ఈవీఎం లపై సందేహాలు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే... యూరప్, ఉత్తర అమెరికాలోని దేశాలు మాత్రం ఈవీఎంలకు దూరంగా ఉంటున్నాయి. ఇదే సమయంలో... ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, అమెరికా తదితర దేశాలు పారదర్శకత లోపించిందని చెబుతూ ఈవీఎంలను నిషేధించడం గమనార్హం.

## సంపాదకీయం

శుక్రవారం 03-05-2024

# కరెంట్ , సాగునీటి పైనే బిఆర్ఎస్ ఆశలు !

లోక్‌సభ ఎన్నికల్లోనూ కెసిఆర్ పాపులర్ పథకాలు మరోమారు ప్రచారాంశం అవుతున్నాయి. రాజకీయ విమర్శలతో పాటు పథకాల పనితీరు ముందుకు వస్తున్నాయి. ఇందులో నిరంతర విద్యుత్, రైతుబంధు, కాళేశ్వరం నీల్లు అంటూ కెసిఆర్ తన ప్రచారంలో ప్రదానంగా ప్రస్తావిస్తున్నారు. ఇవే ఓట్లు సాధిస్తాయని, కాంగ్రెస్, బిజెపిలను దెబ్బతీస్తాయన్న ధీమాలో కెసిఆర్ ఉన్నారు. అందుకే ప్రధానంగా 24 గంటలు కరంట్ అందించిన తీరును ఆయన బాగా ముందుకు తెస్తున్నారు. తాను అధికారంలో ఉండగా ఇచ్చిన కరెంట్‌ను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు బాగా ప్రచారం చేస్తున్నారు. కరెంట్, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లతో రైతులను ఆకట్టుకునేలా ప్రచారం సాగిస్తున్నారు. గతంలో ఎండాకాలంలో ఊరూరా కరెంట్ ఇచ్చిన విషయాన్ని బాగా ఫోకస్ చేస్తురు. ఇప్పటికే ట్రాన్స్‌కో కూడా ఎక్కడా లోటుపాట్లు లేకుండా విద్యుత్ సరఫరాలో ముందున్నది. ప్రధానంగా ఈ నాలుగు మాసాల్లో కాంగ్రెస్ కూడా విద్యుత్ సమస్యను అధిగమించి పనిచేస్తోంది. గతంలో ఇచ్చిన మాదిరిగానే సరఫరా చేస్తున్నారు. అయితే దానిని కాదని కెసిఆర్ కరెంట్ కోతలు అంటూ ఈ మధ్య ట్వీట్లు చేస్తున్నారు. ఎందుకంటే కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు నిరంతర విద్యుత్ అలవాటయ్యింది. కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే. తెలంగాణ ఏర్పడ్డ తరవాత సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని నిరంతర విద్యుత్‌కు పెద్దపీట వేశారనే చెప్పాలి. ఇలాంటి నిర్ణయాలతో తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. అందుకే కరెంట్ కోతలు, ధాన్యం కొనుగోళ్లు, సాగు,తాగునీటి సమస్యలను ప్రధానంగా తమ ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయాల్లో కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టాలని చూస్తున్నారు. అలాగే ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయిగా కెసిఆర్ చెబుతున్నారు. జిల్లాలను మారుస్తామని సిఎం రేవంత్ గతంలోనే ప్రకటించారు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. అయితే అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు జరిగిందని అసెంబ్లీ సాక్షిగా సాఇఎం రేవంత్ ప్రస్తావించారు. అందుకే కాంగ్రెస్‌పై ఎదురుదాడికి అవసరమైన ఎజెండాను ఎత్తుకున్నారు. ప్రధానంగా కెసిఆర్ ఇప్పుడు రైతుల ఎజెండాను భుజానకి ఎత్తుకున్నారు. రైతుబంధుతో పాపులర్ అయిన కెసిఆర్ ఇప్పుడు వారినే నమ్ముకున్నారు. అలాగే వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన వారినే ఓటు బ్యాంక్‌గా గ్రహించారు. ఇందులో భాగంగానే భారతదేశంలోనే గొప్ప రైతులు, ధనవంతులైన రైతులు, ధనవంతులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలోనే అని చెప్పుకునేలా చేశానని అంటులన్నారు. దళితులు, గిరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. దళితబంధు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీస్తున్నారు. దేశంలోనే అతి ఎక్కువ సమయంలో ఆర్థికప్రగతి సాధించాం.. అతికొద్ది సమయంలోనే ఇవన్నీ సాధించుకున్నాం. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా కెసిఆర్ కలల ప్రాజెక్టులు. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లామని చెబుతున్నారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేక చతికిల పడిందని అన్నారు. ఇక రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్లుగా నాటి ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎక్కడా లబ్దిదారులకు అవి అందలేదు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టిందని మాజీమంత్రిలు కూడా అంటున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి పేదలకు వరంగా నిలిచాయని, తులం బంగారం జోడించి ఇస్తామన్నా ఇవ్వడం లేదన్నారు. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ అయ్యిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. మొక్కల పెంపకం పెద్ద ఉద్యమంగా సాగింది. నిరంతర విద్యుత్,నీటి సరఫరా, ఎరువులు విత్తనాలు అందచేత, పెట్టుబడి సాయం కింద ఎకరాకు 8వేలు అందచేసే కార్యక్రమం, రైతులకు బీమా పథకం..ఇవన్నీ కూడా అద్భుతాలు గానే చూడాలన్నారు. కెజి టూ పిజిలో భాగంగా గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే మొండి ధైర్యం కెసిఆర్‌దని నిరూపించారని అన్నారు. తను చేపట్టిన పని విజయవంతంగా పూర్తి చేయడమే తప్ప వెనుదిరిగి చూడని ధృడచిత్తం కెసిఆర్‌కే సొందం. ఈ ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవాలి ఢిల్లీలో పాగా వేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

# కేంద్రంలో సంకీర్ణ సర్కారేనా?

న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల సమరంలో రెండు దశల పోలింగ్ ముగిసింది. మొదటి దశలో 102 స్థానాలకు, రెండో దశలో 88 స్థానాలకు పోలింగ్ జరిగింది. మూడో దశలో 94 స్థానాలకు పోలింగ్ మే7న జరగనున్నది. ఈ మూడు ఫేజ్‌లతో కలిపి 284 స్థానాలకు పోలింగ్ పూర్తవుతుంది. కీలకమైన నాలుగో విడుతలో 96 లోక్‌సభ సీట్లతోపాటు ఏపీలోని 175, అరుణాచల్‌ప్రదేశ్‌లోని 60, సిక్కింలోని 32 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఫేజ్‌లోనే తెలంగాణ, ఏపీలలోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలున్నాయి.. వీటితోపాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు కూడా జరగనున్నాయి. నాలుగో విడుతతో మొత్తం 380 స్థానాలకు పోలింగ్ పూర్తవుతుంది.కేంద్రంలో ఏ కూటమి అధికారంలోకి రాబోతున్నదనే దానిపై అప్పటికి ఒక ప్రాథమిక స్పష్టత వస్తుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అయితే.. ఈలోపే ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతల ఉపన్యాసాలు వారి పార్టీకి మెజార్టీకి తగినన్ని సీట్లు సాధించే అవకాశం లేదన్న అనుమానాలను ప్రతిబింబిస్తున్నాయన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఇదే సమయంలో కేసీఆర్ ఖమ్మం సభలో చేసిన వ్యాఖ్య ఆయన రాజకీయ వైఖరిపై కొత్త అనుమానాలు రేకెత్తిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీకి 200 సీట్లలోపే వస్తాయనే అభిప్రాయం బలంగా వినిపిస్తున్న సమయంలో, స్వయంగా కేసీఆర్ ఆ మాట అంటున్న నేపథ్యంలో.. సమయంలో ఆ పార్టీని ఆదుకునేవారిలో బీఆరెస్ ఒకటని అంచనా వేస్తున్నారు.

### ఆసక్తి రేపిన కేసీఆర్ వ్యాఖ్యలు

మొదటి రెండు దశల పోలింగ్ సరళిని అంచనా వేస్తున్న విశ్లేషకులు ఎన్డీఏ కూటమికి ఇండియా కూటమి గట్టి పోటీ ఇచ్చిందంటున్నారు. మూడవ, నాలుగవ ఫేజ్‌లలోనూ ఇదే కంటిన్యూ అయితే మూడోసారి అధికారంలోకి రావాలని కలలు కంటున్న ఎన్డీఏ ఆశలు నెరవేరే అవకాశాలు తగ్గిపోతాయంటున్నారు. వీళ్లే కాదు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా కేంద్రంలో బీజేపీకి 200 సీట్లు కూడా రావని, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతున్నదని, ఆ ప్రభుత్వంలో నామా నాగేశ్వర్‌రావు కేంద్ర మంత్రి అవుతారని కూడా అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన ఆ పార్టీ లోక్‌సభ ఎన్నికల తర్వాత ఉనికే ఉండదని కాంగ్రెస్, బీజేపీ నేతలు అంటున్నారు. రెండు సీట్లు గెలిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి కోమటిరెడ్డి సవాల్ చేశారు. వీటన్నింటి నేపథ్యంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మూడు నుంచి ఐదు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కేసీఆర్ వ్యూహరచన చేస్తున్నారు. అంతేకాదు సంకీర్ణ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుంది అంటున్నారు. అయితే.. బీఆరెస్ అధినేత మోదీకి 200 సీట్లు రావని చెబుతున్నా.. బీజేపీ మీద, ప్రత్యేకించి మోదీపైనా తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడం లేదని పలువురు ప్రస్తావిస్తున్నారు. ప్రధానంగా రిజర్వేషన్లు, రాజ్యాంగం విషయంలో కేసీఆర్ నోరుమెదపడం లేదని, రొటీన్ ఆరోపణలతో సరిపెడుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మోదీకి ఏ మేరకు సీట్లు తగ్గితే ఆ మేరకు వైసీపీ, టీడీపీ, బీజేడీతోపాటు.. బీఆరెస్ కూడా సహకరిస్తుందని అంచనా వేస్తున్నారు. చివరకు బీఎస్పీ సైతం ఎన్డీయేవైపు మొగ్గినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. బీజేపీ, బీఆరెస్ మధ్య రహస్యబంధం ఉన్నదని కాంగ్రెస్ గట్టిగా ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. అందుకే మోదీ విద్వేష ప్రసంగాలపైన, ఎలక్టోరల్ బాండ్ల బాగోతంపైన బీఆరెస్ మాట్లడటం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కేసీఆర్ తరచూ వైఖరి మార్చుతారన్న అపవాదు ఢిల్లీ రాజకీయవర్గాల్లో బలంగానే ఉన్నది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిలోకి బీఆరెస్ వచ్చే అవకాశాల్లేవని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక బీఆరెస్‌కు మిగిలింది బీజేపీకి మద్దతు ఇవ్వడమేనని అంటున్నారు.గతంలో దేశ ప్రయోజనాల కోసం బీజేపీ బిల్లులకు మద్దతు ఇచ్చామని చెప్పుకొన్న విధంగానే ఇప్పుడు కూడా తప్పని పరిస్థితిలో బీజేపీకి మద్దతు ఇస్తున్నట్టు చెబుతారని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇదంతా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతి స్థితి. ఇప్పటికి మాత్రం మోదీ, అమిత్‌షా వంటి బీజేపీ అగ్రనేతల మాటలు చూస్తే ఆ పార్టీకి సొంతగా మెజార్టీ కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని, అది సంకీర్ణానికి దారి తీసే అవకాశాలు మెండుగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

### ప్రధాని అభ్యర్థిపై చర్చ




మొన్నటిదాకా మూడోసారి మోదీనే ప్రధాని కాబోతున్నారని బీజేపీ ధీమా వ్యక్తం చేసింది. తాను మరోసారి అధికారంలో వస్తున్నానని మోదీ సైతం చెప్పుకొన్నారు. బీజేపీకి 370 సీట్లు అడిగారు.. ఎన్డీయే ఈసారి చార్‌సౌ పార్ అన్నారు. కానీ.. ఇప్పుడు సాధ్యమైనంత ఎదురుదాడికి దిగుతున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 'ఇండియా కూటమిని గెలిపిస్తే ఏదేదో జరిగిపోతుందని చెప్పి భయపెడుతున్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఆస్తులు గుంజుకుంటుందని బెదిరిస్తున్నారు. ఏదైనా చెప్పి.. ఇండియా కూటమిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారు' అని ఒక సీనియర్ జర్నలిస్టు చెప్పారు. అంతేకాకుండా తామైతేనే స్థిరంగా పాలిస్తామని, ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థే లేదని బీజేపీ నాయకులు చెబుతున్నారు.కర్ణాటక, మహారాష్ట్ర ప్రచార సభల్లో ప్రధాని మాట్లాడుతూ.. విపక్ష కూటమి ఐదేళ్లకు ఐదుగురు ప్రధానమంత్రుల ఫార్ములతో ఒప్పందానికి వచ్చాయని చెబుతూ.. ప్రధాని అభ్యర్థిని ఎంపిక చేసుకోలేని వారి చేతికి దేశ పాలనా పగ్గాలు అందించి మళ్లీ ఆ తప్పు చేస్తారా? అని ప్రశ్నించారు. బీహార్‌లోని ఝుంఝూర్‌పూర్ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. 'ఒకవేళ పొరపాటున ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎంకే స్టాలిన్, శరద్ పవార్, లాలూప్రసాద్ యాదవ్, మమతా బెనర్జీ ఒక్కో ఏడాది చొప్పున ప్రధాని కుర్చీని పంచుకుంటారు. ఇక ఎంత మిగిలితే అంతకాలంతో రాహుల్ గాంధీ సర్దుకుపోవాలి. దేశాన్ని నడిపేది అలాగేనా?' అని ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని పదవిని విపక్షంలో ఎవరెవరు పంచుకుంటారో ఆయన చెప్పారంటే ఓటమిని బీజేపీ కూటమి అంగీకరించినట్లేగా? అన్నారు. 400 సీట్ల గురించి చెప్పినవాళ్లే ఇప్పుడు తర్వాత సర్కార్ ఇండియా కూటమిదేనని ఒప్పుకుంటున్నారని, దానికి ఆమె వాళ్లకు కృతజ్ఞతలు చెప్పారు.

### కేంద్రంలో అధికారాన్ని తేల్చేది నాలుగు రాష్ట్రాలే

కేంద్రంలో అధికారంలో చేపట్టాలంటే అత్యధిక స్థానాలున్న యూపీ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో వచ్చే సీట్లే తేలుస్తాయి. ఎందుకంటే ఈ నాలుగు రాష్ట్రాల్లో 210 స్థానాలున్నాయి. యూపీలో గతంలో 62 స్థానాలు గెలుచుకున్న బీజేపీ అంచనాలు ఈసారి తారుమారవుతాయని అంటున్నారు. బీహార్‌లో ఎన్డీఏ గత ఎన్నికల్లో 40 స్థానాలకు గాను 39 చోట్ల జయకేతనం ఎగురవేసింది. నితీశ్ మహాఘట్‌బంధన్ వీడి పొరపాటు చేశారని ఎక్కుమంది ప్రజలు అభిప్రాయపడుతున్నారని పరిశీలకులు అంటున్నారు. ఆయన అధికారం కోసం ఎన్డీఏ కూటమిలో చేరడం వల్ల రాష్ట్రానికి ఒనగూరిన ప్రయోజనం ఏమీ లేదనేది అక్కడి ప్రజల భావన. దీనికి తోడు ఎన్నికల షెడ్యూల్ తర్వాత అక్కడ కూటముల్లో మార్పులు చోటు చేసుకున్నాయి.నితీశ్ ప్రభ మసకబారడటం, ఇండియా కూటమి బలంగా ఉండటంతో అక్కడ ఊహకందని తీర్పు ఉంటుందంటున్నారు. మరో కీలకమైన మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలకు 41 చోట్ల గెలిచింది. రాష్ట్రంలో అధికారం కోసం బీజేపీ చేసిన రాజకీయ విన్యాసాలు లోక్‌సభ ఎన్నికల నాటికి కూటమిలో చీలికలు తెచ్చాయి. ఇవి కమలనాథులను కలవర పెడుతున్నాయి. సీట్ల సర్దుబాటు విషయంలో ఇండియా కూటమి విభేదాలు వచ్చినా చర్చల ద్వారా పరిష్కరించుకుని ఎన్డీఏ కూటమికి సవాల్ విసురుతున్నది. బెంగాల్‌లో తృణమూల్, బీజేపీ మధ్యే పోటీ నెలకొన్నది. ఆ రాష్ట్రంలో జరిపిన సర్వేలు 2019 ఫలితాలే కొంచెం అటుఇటుగా వస్తాయని అంచనా వేశాయి. ఈ నాలుగు రాష్ట్రాల్లో పరిణామాలను చూస్తే బీజేపీకి ప్రతికూల పరిస్థితులే ఉన్నాయి విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రజా సంక్షేమమే జగన్ పాలన లక్ష్యం



అమరావతి,ఎన్నికల వేళ గుంటనక్కలు ఏకమవుతున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఘాటు విమర్శలు చేశారు. కొత్తగా భ్రమలు కల్పించేందుకు చంద్రబాబు ప్రయత్నాలు సాగిస్తున్నారని సజ్జల ఆరోపించారు. పొత్తులు లేకుంటే పాలిటిక్స్ లేవనే కలర్ ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తన పాచికలు పారేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను తిప్పుకొట్టాలని ఆయన క్యాడర్ కు పిలుపునిచ్చారు..తెలుగుదేశం, జనసేన పార్టీని ఉద్దేశించిన ఆయన ఈ కామెంట్స్ చేశారు. ఆర్కెస్ట్రా పెట్టుకొని పగటి వేషగాడిలా, పిట్టలదొరలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లు సక్రమంగా పాలించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో జగన్‌కు వస్తున్న ఆదరణ కూడా ప్రజల్లో ఆయనకు ఉన్న ఛరిష్మాను సూచిస్తోందని అన్నారు. సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సజ్జల రామకృరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు వైఖరిపై సజ్జల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన పథకాలను వైసీపీ రద్దు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి పథకాలు చంద్రబాబు అమలు చేశారు, వాటిలో ఏం రద్దు చేశామో చెప్పాలన్నారు. అన్నా క్యాంటీన్‌ను, చంద్రన్న కానుకలపై డప్పు కట్టుకోవటం మినహా చేసిందేమీ లేదన్నారు. ప్రజానేత జగన్ మోహన్ రెడ్డి పదేళ్ళపాటు ప్రజల్లో తిరిగారు కాబట్టే ఆయన్ను నమ్మి జనం అధికారం కట్టబెట్టారని సజ్జల అన్నారు. ఎన్నికల్లో మరోమారు ప్రజలు జగన్‌కు మాత్రమే మద్దతు ఇవ్వటం తథ్యమని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో చాలా అలర్ట్‌గా ఉండాల్సిన పరిస్థితి ఉందని క్యాడర్‌కు సజ్జల సూచించారు. ఏ మాత్రం ఏమరు పాటుగా ఉన్నా వెన్నుపోట్లు, కత్తిపోట్లు ఉంటాయని అన్నారు. ప్రజలు ఆశలు పెట్టుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ సర్కార్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసామని,మరోమారు అధికారంలోకి వచ్చి మరింతగా అబివృద్ధి చేస్తామని, అప్పటి వరకు అంతా కలసిపని చేయాలని సజ్జల పిలుపు నిచ్చారు. చరిత్ర కూడా అవకాశం ఇచ్చిందని, వచ్చే ఎన్నికల్లో 175 టార్గెట్‌ను రీచ్ అవ్వటానిక అవసరమైన అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని క్యాడర్‌కు సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ పాలన అందించడం జగన్‌కే సాధ్యమయ్యిం దని సజ్జల అన్నారు. జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం ఎవరికీ లేదని, ప్రజలు జగన్ పాలనపై నమ్మకంతో ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులంతా సమైక్యంగా పని చేసి మరోమారి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. చరిత్రలో ఏ నాయకుడికి రానంత ప్రజాదరణ జగన్‌కు వచ్చిందని అన్నారు. ఈ రాష్ట్రం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుందనే నమ్మకంతోనే జగన్‌కు నాయకత్వాన్ని అప్పగించారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ప్రజల్లోకి వెళ్ళి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత జగన్‌కు దక్కిందని తెలిపారు. ఇలాంటి పాలన మరలా రావాలనే ప్రజలు ఎదురు చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోను అమలు చేశారు, కాబట్టే జగన్ సక్సెస్‌ఫుల్ లీడర్ అయ్యారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి అన్ని వర్గాలను కలుపుకొని రెండే రెండు పేజిల్లో మేనిఫెస్టో ఇచ్చి ప్రజల నమ్మకాన్ని దక్కించుకోవటం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. 98.5 శాతం పనులు పూర్తి చాశామని ధీమాగా చెప్పలగలమని, అయితే జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయటం చంద్రబాబుకు సాధ్యం కాదని సజ్జల అభిప్రాయపడ్డారు. అలాగే చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కూడా అన్నారు.

### టిడిపి నేతలపై అక్రమ కేసుల వెనక ఎమ్మెల్యే

అనంతపురం, టీడీపీ నేత జయరాం నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం నేతలు ఆందోళనకు దిగారు. అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ నేతలు నిరసన చేపట్టారు. గత అర్ధరాత్రి టీడీపీ నేత జయరాం నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. దీంతో ఉద్దేశపూర్వకంగానే తెలుగుదేశం నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆందోళన చేపట్టారు. ఓటమి

# శ్రామిక శక్తిని క్యాష్ చేసుకుంటున్న పారిశ్రామికవేత్తలు

న్యూఢిల్లీ,ఏటేటా కార్మిక దినోత్సవాలు జరుపుకుంటూ,,మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నా కార్మిక రంగం మాత్రం పురోగతి సాధించడం లేదు. కార్మికుల శ్రమశక్తితో ఎదుగుతున్న వారు వారిని పట్టించుకోవడం లేదు. గతం కన్నా మిన్నగా శ్రమదోపిడీ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కానవస్తోంది.యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో విద్యావంతులైన యువత ఈనాడు శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది.పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. ఆ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# మరో దుమారం

న్యూఢిల్లీ,కొవిడ్-19 వ్యాక్సిన్‌పై మరోసారి వివాదం ముసురుకుంది. ఇన్నాళ్లు దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నప్పటికి అధికారికంగా ఎవరూ సైడ్‌ఎఫెక్ట్స్‌ను ఎత్తి చూపలేదు. ఈ కొవిడ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు ఉన్నాయని తొలిసారిగా ఆస్ట్రాజెనెకా ఫార్మాస్యూటికల్ దిగ్గజం నోరు విప్పింది. యునైటెడ్ కింగ్‌డమ్ హైకోర్టు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో కీలక అంశాలను వెల్లడించింది ఆస్ట్రాజెనెకా సంస్థ. చాలా అరుదైన సందర్భాల్లో వచ్చే టీటీఎస్‌కి కొవిడ్ -19 వ్యాక్సిన్ కారణం కావచ్చని పేర్కొంది. టీటీఎస్ అంటే థ్రాంబోసిస్ విత్ థ్రాంబోసైటోపెనియా సిండ్రోమ్. ఈ వ్యాధి కారణంగా రక్తం గడ్డకట్టడం జరుగుతుందని అదే టైంలో రక్తంలోని ప్లేట్‌లెట్ కౌంట్‌ను కూడా తగ్గిస్తుందని తెలిపిందని టెలిగ్రాఫ్ పేర్కొంది. కోవిషీల్డ్‌తోపాటు వాక్స్‌జ్రెవ్రియా వ్యాక్సిన్‌ను ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ కలిసి రూపొందించాయి. ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. దీని వల్ల రోగులు వేరే వ్యాధుల బారిన పడుతున్నారని చాలా మంది వైద్యులు మొత్తుకున్నారు. కానీ ఆస్ట్రాజెనెకా మాత్రం వాటిని ఖండిస్తూ వచ్చింది. కోర్టుల్లో కూడా చాలా కేసులు ఈ వ్యాక్సిన్‌పై వేశారు. ఇన్నాళ్లకు వాటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ తాము తయారు చేసిన వ్యాక్సిన్ వల్ల సైడ్‌ఎఫెక్ట్ ఉన్నట్టు కోర్టుకు తెలిపిందీ ఆస్ట్రాజెనెకా. ఈ వ్యాక్సిన్ వల్ల చాలా మంది తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని వేర్వేరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని కేసులు రిజిస్టర్ అయ్యాయి. కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ కంపెనీకి వ్యతిరేకంగా మొదటి కేసును జామీ స్కాట్ అనే వ్యక్తి దాఖలు చేశాడు. 44 ఏళ్ల స్కాట్ వ్యాక్సిన్ తీసుకున్న పది రోజులకే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడే అతన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే వ్యాక్సిన్ వల్ల వచ్చే ఇమ్యూన్ థ్రాంబోసైటోపెనియాగా వైద్యులు అనుమానించారు. స్కాట్ తాత్కాలికంగా కోలుకున్నా పూర్తిగా ఆరోగ్యవంతుడు కాలేకపోయాడు. ఆయన మెదడు దెబ్బతింది. ఆ వ్యక్తి బతకడం కష్టమని పదే పదే వైద్యులు కుటుంబాని చెపుతూ వచ్చారు. దీనంతటికీ వ్యాక్సినే కారణమని గ్రహించిన స్కాట్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. వీళ్లంతా వంద మిలియన్ డాలర్ల నష్టపరిహారం సంస్థ నుంచి కోరుతున్నారు.ఇన్నాళ్లూ ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చింది ఆస్ట్రాజెనెకా. టీటీఎస్ కు కారణం వ్యాక్సిన్ అనే వాదనతో తాము ఏకీభవించబోమంటూ వాదిస్తూ వచ్చారు. ఇన్నాళ్లు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుకుందా సంస్థ. ఫిబ్రవరిలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సంస్థ ఇలా చెప్పుకొచ్చింది. ' ఏజెడ్ టీకా వల్ల చాలా అరుదైన సందర్భాల్లో టీటీఎస్‌కి కారమమవుతుందని గ్రహించాం. దీనికి కారణాలు మాత్రం తెలియడం లేదు. బాధితుల తరపున వాదించిన లాయర్లు... వ్యాక్సిన్ లోపభూయిష్టంగా ఉందని వాదించారు. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంలో కూడా సంస్థ ప్రయత్నించలేదని మార్కెట్‌లోకి వదిలారంటూ వాదించారు. దీన్ని ఆస్ట్రాజెనెకా సంస్థ లాయర్లు ఖండించారు. ఈ కరోనా వ్యాక్సిన్‌పై తొలి కేసు వేసిన జామీస్కాట్ భార్య ది టెలిగ్రాఫ్ పత్రికతో మాట్లాడుతూ జామీ పరిస్థితికి ఆస్ట్రాజెనెకా , ఆ సంస్థ తయారు

# ఎన్నాళ్లో వేచిన ఉదయం

అమరావతి, వైసీపీ అధికారంలోకి వచ్చాక ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు మేడు సంబరం తెచ్చింది. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న ఫస్టకే జీతాలు వారికి ఆనందం తెచ్చి పెట్టాయి. ఇంతకాలం ఠంచ్‌నాగా జీం రావాలని పడిన బాధలు అంతా ఇంతా కాదు. ఒకటో తారీఖున జీతాలు పడక ఉద్యోగులు ఎన్నో అవస్థలు పడ్డారు. అసలు నెలలో జీతాలు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితులు ఎదురయ్యారు. జీతాల కోసం ఉద్యోగులు, పెన్షన్ కోసం పెన్షన్‌దారులు ఎంత ఎదురు చూశారో తెలిసిందే. మరో 12 రోజుల్లో ఎన్నికలనగా అనూహ్యంగా ఈ నెల మాత్రం జీతాల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆశ్చర్యపోయేలా ప్రభుత్వం వ్యవహరించింది. గత నాలుగున్నరేళ్ల నుంచి ఒకటవ తేదీన జీతాలు, పెన్షన్లు పడిన దాఖలాలు లేవు. అయితే ప్రభుత్వ ఉద్యోగులను ఆశ్చర్యపరుస్తూ ఏపీ ప్రభుత్వం మే 1న జీతాలు, పెన్షన్లు వేసేసింది. పోలింగ్ తేదీ మే13న కావడంతో ప్రభుత్వం అలెర్ట్ అయ్యింది. మే ఒకటవ తేదీన బ్యాంకులకు సెలవు అయినప్పటికీ ఉదయం 10 గంటలకు ఉద్యోగులకు వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్లు అకౌంట్లలో జమ అయ్యాయి. వైసీపీపై ఉద్యోగులు, పెన్షనర్లు గుర్రుగా ఉన్నారని ఒకటవ తేదీన వేతనాలు, పెన్షన్లతో గాలం వేసే ప్రయత్నం చేస్తున్నట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఒకటవ తేదీన వేతనాలు వేశారని వాట్సప్ గ్రూపుల్లో సెటైర్లు ప్రచారం అవుతున్నాయి. మోడల్ కోడ్ అమలులో ఉండటం వలనే జీతాలు వేశారని ఉద్యోగులు చెబుతున్నారు. ఎన్నికలు ఉన్నాయని... అందుకే జీతాలు అంటూ ఉద్యోగుల వాట్సప్ గ్రూపుల్లో మెసేజ్‌లు హల్‌చల్ చేస్తున్నారు. ఏది ఏమైనా నాలుగున్నరేళ్ల తర్వాత సరిగ్గా ఒకటో తారీఖున జీతాలు, పెన్షన్లు పడటడంతో అటు ఉద్యోగులు, ఇటు పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


# అమలుచేయదగ్గ హామీలతో మేనిఫెస్టో

అమరావతి, పూర్తిగా అమలు చేయదగ్గ మేనిఫెస్టోనే తాము రూపొందించామని మాజీ ఆర్థికమంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. తమ మేనిఫెస్టో అమలుపై ఎవరికైనా సందేహాలుంటే నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... అనవసరపు ఖర్చులు తగ్గిస్తామని.. ఆదాయాన్ని పెంచుతామన్నారు. అనవసరపు ఖర్చులు తగ్గిచడం ద్వారా సుమారు రూ. 2-3 వేల కోట్లను ఆదా చేయవచ్చని చెప్పుకొచ్చారు. పన్నులు వేయకుండా.. వ్యవస్థలను స్ట్రీమ్ లైన్ చేయడం ద్వారా ఆదాయం పెంచుతామన్నారు. నాన్ ట్యాక్స్, ఓన్ ట్యాక్స్ రెవెన్యూలు పెరిగేలా ఫోకస్ పెడతామన్నారు. తాము ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్నాం కాబట్టి.. గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు ఎక్కువగా వచ్చేలా ప్లాన్ చేసుకుంటామని తెలిపారు. డివల్యూషన్ ఫండ్స్ షేర్ను 50 శాతం చేయాలనే డిమాండ్ పెట్టి కేంద్రాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తామన్నారు. ఐటీ, టూరిజం రంగాలను ప్రోత్సహించడం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం ఐటీ, టూరిజం రంగాలను నాశనం చేసిందని విమర్శించారు. వైద్యారోగ్యానికి ఈ ప్రభుత్వం ఒక్క శాతం కూడా ఖర్చు పెట్టలేదన్నారు. పేదవాడికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో సేవలు అందడం లేదని.. ఆరోగ్య శ్రీ బిల్లులు ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ అమల్లోకి రానుందన్నారు. ఈ ప్రభుత్వం అప్పుల కోసం పాకులాడిందని.. తాము ఆదాయం పెంచడంపై దృష్టి సారిస్తామని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# ప్రధాని పదవికే కళంకితం...

సిరిసిల్ల,గత వారం రోజులుగా ప్రధాన మంత్రి ప్రకటనలు చూస్తే ప్రధాని పదవికే కళంకితం తెచ్చే విధంగా దిగజారి మాట్లాడుతున్నారని, మొదటి, రెండవ దశ పోలింగ్ ఎన్నికల తరువాత ప్రధాన మంత్రి మోడీ వైఖరి లో పూర్తిగా అసహనం వచ్చిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఉత్తర, దక్షిణ భారత దేశంలో జరిగిన పోలింగ్ లో బీజేపీ గ్రాఫ్ పడిపోవడానికి నరేంద్ర మోడీ ప్రకటనలే కారణమన్నారు. 30 సంవత్సరాల తరువాత బీజేపీ కి స్పష్టమైన మెజారిటీ వచ్చిందని, అంత మెజారిటీ వచ్చినా అబ్ కి బార్ చార్ సౌ అంటున్నారని, దేశంలో ఉన్న మేదావులు , ప్రజాస్వామిక వాదులు ఆలోచించాలన్నారు.దేశంలోని సంపద అంతా అదానీ, అంబానీ లకు అప్పగిస్తున్నారని, మోడీ నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని, ప్రధాన మంత్రి 400 సీట్లు గెలుచుకుంటే బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి ఎస్సి, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు తొలగించవచ్చని చూస్తున్నారన్నారు. మూడవ వంతు అంటే 543 ఎంపీల్లో 400 మెజారిటీ ఉంటే రాజ్యాంగాన్ని మార్చవచ్చని చూస్తున్నారని, భవిష్యత్ లో నియంతలాగ ఉండాలని చూస్తున్నారన్నారు. దేశ సంపద అంతా అదానీ, అంబానీలకు గుజరాత్ కుటుంబాలకు లకు అప్పగించాలని చూస్తున్నారని, దేశంలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఉండకుండా చూడాలనీ చేస్తున్నారన్నారు. అందుకే ఆ ఆలోచనతో అబ్ కి బార్ చార్ సౌ అంటున్నారని పేర్కొన్నారు. నిజానికి క్షేత్ర స్థాయిలో బీజేపీకి ఎవరు ఓటు వేయడం లేదని, గతంలో 4 లక్షల మెజారిటీతో గెలిచిన సీట్లు కూడా ఇప్పుడు 50 వేలు, లక్ష తో ఓడిపోతున్నా యని ఇంటెలిజెన్స్ సర్వేలు చెబుతున్నాయని వెల్లడించారు.దేశంలో కాంగ్రెస్ వస్తె ఆస్తులు ముస్లింలకు ఇస్తారని అంటున్నాడని, మంగళ సూత్రాలు గుంజుకుంటారని అంటున్నాడని, ప్రధాన మంత్రి స్థాయి వ్యక్తి అర్బన్ నక్సలిజం వస్తుందని, హనుమాన్ చాలీసా చదవనివ్వమని అంటున్నాడని దుయ్యబట్టారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు ఎవరు బీజేపీ వైపు లేరని, నిన్న రాష్ట్రానికి వచ్చిన మోడీ జహీరాబాద్ లో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని అంటున్నారని, ప్రధాన మంత్రి స్థాయికి ఎంత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలోని 11లక్షల కోట్ల సంపద ఎల్ఐసి, ఎయిర్పోర్ట్, పోర్టులు, బిఎస్ఎన్ఎల్ తో సహా అదానీ, అంబానీ లకి అప్పగించింది వాస్తవం కాదా ప్రశ్నించారు. బీజేపీ ఒక్క సీటు గెలిచిన భవిష్యత్ కాలంలో ఎస్సి, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. ఆనాడు మండల కమిషన్ తెస్తే అద్వానీ కమండల్ పేరుతో యాత్ర చేసి దేశం మొత్తం అల్లకల్లోలం చేసింది వాస్తవం కాదా అని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈదేశంలో రిజర్వేషన్ రహిత భారతదేశం తెస్తామన్నది వాస్తవం కాదా అన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఉత్నా అబాది ఇత్నా ఇచాదరి అంటే కుల గణన చేస్తామంటే దానికి వ్యతిరేకంగా కేంద్ర బీజేపీ నాయకత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బండి సంజయ్ కూడా దళితుల రిజర్వేషన్లు అవమానకరంగా మాట్లాడింది వాస్తవం కాదా అన్నారు. బీజేపీ ఫ్యూడలిస్ట్ ల పార్టీ, వ్యాపారస్తుల పార్టీ అని, దేశం మొత్తం మీద 30-40 లక్షల ఖాళీలున్న ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని, రిజర్వేషన్ల ద్వారా వస్తారని యూపీపీఎస్సీ ద్వారా ఐఏఎస్, ఐపీఎస్ లకు సంబంధించి రిజర్వేషన్లు ఇవ్వడం లేదని పార్లమెంట్ సాక్షిగా

# ఏపీలో జనసేన సింబల్‌కు ఎసరు



విజయవాడ : చట్టం తన పని తాను చేస్తుంది. ఇది నిజం.. కానీ, అదే చట్టాన్ని అన్వయించుకోవటం రాజకీయ పార్టీల నైజం. ఇది పచ్చి నిజం. ఏపీలో జనసేన పార్టీ గుర్తు గ్లాజు గ్లాసును స్వతంత్ర అభ్యర్థులు గుంజుకోవటం యాదృశ్చికమా? లేక రాజకీయ కుట్రా? అనే చర్చ మొదలైంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టులు, బీఎస్పీతో కలిసి జనసేన పోటీ చేసింది. జనసేనకు 5.53 శాతం, సీపీఐకి 0.11 శాతం, సీపీఎంకు 0.32 శాతం, బీఎస్పీకి 0.28 శాతం ఓట్లు వచ్చాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జనసేన పార్టీకి గుర్తింపు ఇవ్వాలంటే కనీసం 6 శాతం ఓట్లు రావాలి. ఈ స్థితిలో జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసు త్రిశంకు స్వర్గంలో కొట్టి మిట్టాడుతుండగా.. ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి చావు దెబ్బ కొట్టే రీతిలో ప్రత్యర్థులు పథకం రచించారు. రెబల్ అభ్యర్థులను రంగంలోకి దించారు. జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తే.. ఆ అభ్యర్థి పేరిటే మరో నకిలీ అభ్యర్థిని రంగంలోకి దించారు. గాజు గ్లాసు గుర్తుపోలిన బకెట్ గుర్తును ఎంచుకున్నారు.

జన సైన్యమే టార్గెట్ ..

ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును ధ్వంసం చేయటమే లక్ష్యంగా.. ఏపీలో రాజకీయ చదరంగం పావులు కదిలాయి. మరీ ముఖ్యంగా జనసైన్యాన్ని నిర్వీర్యం చేయటమే లక్ష్యంగా వ్యూహరచన జరపటమే కాదు.. అమలులో ప్రతిపక్ష పార్టీని బాబోయ్ అనిపించిన తీరు.. రాజకీయ పరిశీలకులనే ఆశ్చర్య పరిచింది. ఇలాంటి వ్యూహం కూడా ఉంటుందా అని నోరు వెళ్లబెట్టే పరిస్థితి ఏర్పడింది. ఇక టీడీపీ, బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న స్థానాల్లో రెబల్ అభ్యర్థులను ప్రోత్సహించారు. జనసేన పార్టీకి గుర్తింపు లేని స్థితిలో గాజు గ్లాసును కోరుకున్నారు. ఇక్కడ జనసేనకు నష్టమేంటీ? కూటమికి కష్టమేంటీ? అంటే.. ప్రభుత్వం ఓటు చీలకూడదని జట్టుకట్టిన కూటమి ఓటు బ్యాంకునే గుల్ల చేయటం ఇక్కడి వ్యూహంగా కనిపిస్తోంది.

ఓట్లు చీల్చడమే మెయిన్ టార్గెట్

కనీసం రెండు మూడు వేల ఓట్లు చీలినా.. ఓటమి అంచుల్లోకి చేరక తప్పదు అనే థియరీని ఇక్కడ పాటిస్తున్నారు. సరీగా ఎక్కడ కూటమి అభ్యర్థి గెలుస్తాడో.. అక్కడే గాజు గ్లాసు కోసం బినామీ అభ్యర్థిని రంగంలో దింపుతున్నారు. అయితే, ఈ గుర్తును ఇతర స్వంతంత్ర అభ్యర్థులకు ఇవ్వవద్దని కూటమి న్యాయ పోరాటానికి దిగింది. టీడీపీ. బీజేపీ కూటమితో 10 శాతం పైగా సీట్లల్లో పోటీ చేస్తున్నామని జనసేన ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. ఇతరులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించొద్దని విజ్ఞప్తి చేసింది. 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేస్తోంది. మిగిలిన చోట్ల టీడీపీ, బీజేపీకు మద్దతు ఇస్తోంది. ఫ్రీ సింబల్ జాబితాలో ఉండటంతో మిగిలిన నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. దీంతో కూటమి పార్టీలు ఆందోళన చెందుతున్నాయి.

కోస్తా.. ఉత్తరాంధ్రలో కూటమికి దడ

విశాఖ ఉమ్మడి జిల్లాలో ఒక ఎంపీ, రెండు అసెంబ్లీ సీట్లలో ఇండి పెండెంట్లకు గాజు గ్లాస్ కేటాయించారు. జనసేన ఓట్ బ్యాంక్ ఎక్కువగా ఉన్న గాజువాక, భీమిలిలో ఇండిపెండెంట్లు గాజు గ్లాస్ గుర్తును సింబల్ దక్కించుకున్నారు. విజయనగరం అసెంబ్లీ బరిలో టీడీపీ రెబల్ అభ్యర్థి మీసాల గీతాకు గాజు గ్లాసు గుర్తు కేటాయించారు. అనకాపల్లి ఎంపీకి కృష్ణ స్వరూప్‌కు గ్లాస్ సింబల్ దక్కింది. తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం, జగ్గంపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు అసెంబ్లీ స్థానం నుంచి గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉండగా 9మంది ఇండిపెండెట్లు ఉంటే.. పాలపర్తి జాన్ సన్ అనే స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు.

గాజు గ్లాసు గుర్తుతో ఇతరులు పోటీ..

ఏలూరు జిల్లా చింతలపూడి లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మువ్వల ఎస్తేరు రాణికి ఇక, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు వచ్చింది. విజయవాడ ఎంపీ స్థానంతో పాటు జగ్గయ్యపేట, కైకలూరు, మైలవరం, మచిలీపట్నం అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులు కోరగా జనసేన గుర్తు గాజు గ్లాసును అప్పగించారు. మచిలీపట్నం జనసేన అభ్యర్థిగా ఎంపీ బాలశౌరి విస్తృత ప్రచారం చేశారు. ఇక్కడ రెండు ఓట్లు గాజు గ్లాసుకే పడితే.. బందరులో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రకు చావు దెబ్బే. ఇక వైసీపీ అభ్యర్థికి విజయం ఖాయం ఇది ఎత్తుగడ. పల్నాడు జిల్లామాచర్ల , వినుకొండ అసెంబ్లీ స్థానాలకు ఇండిపెండెంట్ అభ్యర్థులకు, గుంటూరు జిల్లా మంగళగిరిలో నవతరం పార్టీ అభ్యర్థికి , గుంటూరు పశ్చిమ లో ఇండిపెండెంట్ అభ్యర్థికి, గుంటూరు పార్లమెంట్ స్థానంలో నవతరం పార్టీ పార్లమెంట్ అభ్యర్థికి గాజు గ్లాసును గుర్తుగా కేటాయించారు.

రాయలసీమలోనూ గ్లాసు ఎఫెక్ట్

తిరుపతి జిల్లాలోనూ పలువురు స్వతంత్రులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించారు. శ్రీకాళహస్తీ ఇండిపెండెంట్ అభ్యర్థి భాస్కర్ తీగలకు, మదనపల్లెలో స్వతంత్ర అభ్యర్థి షాజహాన్ బాషాకు, చంద్రగిరిలో మరో ఇండిపెండెంట్ అభ్యర్థికి, నగరిలో జయరామయ్యకు, నెల్లూరు జిల్లా కావలి, ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు అప్పగించారు. కడప జిల్లాలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులకు. మైదుకూరు, కమలాపురం నియోజకవర్గాల్లో స్వతంత్రులు కోరడంతో గాజు గ్లాసు గుర్తును కేటాయించారు. రాజంపేట ఎంపీ స్థానంలో ఎట్టకేలకు పులి శ్రీనివాసులు ఇండిపెండెంట్ అభ్యర్థికి కూడా గాజు గ్లాసు గుర్తు దక్కింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో డోన్, పత్తికొండ, ఆదోని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసుగుర్తును కేటాయించారు. ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల స్వతంత్ర అసెంబ్లీ అభ్యర్థలకు కూడా గాజు గ్లాస్ గుర్తు దక్కింది.. అనంతపురం జిల్లాలో మూడు చోట్ల ఇండిపెండెంట్ అభ్యర్థులకు గాజు గ్లాస్ కేటాయించారు.. తాడిపత్రి, రాప్తాడు, గుంతకల్లు అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు దక్కింది. టీడీపీ నుంచి ముఖ్య నేతల బుజ్జగింపు ఫలితంగా నూజివీడు నుంచి ముద్రబోయిన వెంకటేశ్వర రావు, మాడుగుల నుంచి పైలా ప్రసాద్, మడకశిర నుంచి సునీల్ కుమార్ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కానీ, మరి కొన్ని కీలక నియోజకవర్గాల్లో మాత్రం రెబల్స్ పోటీలో నిలిచారు.

ప్రత్యామ్నయ వ్యూహంలో

గాజుగ్లాసు గుర్తుతో కూటమి అభ్యర్థులకు తీరని నష్టం కల్పించే స్వతంత్రుల వ్యూహం నుంచి కోలుకునేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాధినేత పవన్ ప్రతి వ్యూహాన్ని రచించారు. తొలుత న్యాయ పోరాటాన్ని ఎంచుకున్నారు. హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయగా.. ఈ అభ్యంతరాలపై 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటామని ఈసీ హైకోర్టుకు వివరించింది. ఇక.. కూటమి రెబల్స్‌ని సస్పెండ్ చేస్తూ చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. హైకోర్టు పిటీషన్‌లో డీపీపీ సైతం ఇంప్లీడ్ అయ్యింది. ఇక.. పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి కేంద్రీకరించారు. స్వతంత్ర అభ్యర్థులు అంతా అధికార పార్టీ పెయిడ్ బ్యాచ్ అని ప్రచారం చేయాలన్ని నిర్ణయానికి వచ్చారు. క్షేత్ర స్థాయిలో గాజు గ్లాసు గుర్తుపై అసలు విషయాలను ప్రచారం చేయాలని, నకిలీ అభ్యర్థుల పేర్లు ఉంటే.. బ్యాలెట్‌లో తమ సంఖ్య ఆధారంగా ఓటు వేయించాలని పార్టీ లీడర్లకు సూచించారు.

# సోషల్ మీడియాలో విష ప్రచారానికి చెక్!



న్యూఢిల్లీ,భారత రాజకీయాల్లో సోషల్ మీడియా ప్రభావం అంతా ఇంతా కాదు. 2014 లోక్‌సభ ఎన్నికలు మొదలుకొని నేటివరకు సోషల్ మీడియా హవానే నడుస్తోంది. ఒక హెూటల్‌లో చీపురుకట్టతో మోదీ ఊడుస్తున్నట్టు కన్పించిన ఫొటో సోషల్‌మీడియాలో ఓ సంచలనం. 'చాయ్‌వాలా ప్రధాని కావొద్దా?', 'ఏక్ బార్ మోదీ సర్కార్' అనే నినాదాలను జనంలోకి బలంగా తీసుకెళ్లింది సోషల్ మీడియా. ఆ తర్వాత మోదీ తన ప్రతీ మూమెంట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తాజాగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూడా సోషల్ మీడియా అయిన 'లో తన ఖాతా తెరిచారు. అకౌంట్ తెరిచిన మొదటిరోజు 27 వేల మంది ఫాలోవర్స్ వచ్చారంటే సోషల్‌మీడియాపై ప్రజల్లో ఉన్న ఆసక్తి ఇట్టే అర్థమవుతుంది.ఇన్నాళ్లు లక్షలాది మంది సోషల్ మీడి యా ద్వారా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టా, యూట్యూబ్ ఇలాంటి వాటిని వినియోగించి కేసీఆర్ గురించి చాలా అంశాలు చెప్పారు, తెలుసుకున్నారు. నిందలేసిన వారు కొందరైతే ప్రశంసలు కురిపించిన వారు ఎందరో. అయితే కేసీఆర్ రోజువారీ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలు ఇకనుంచి సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలియబోతున్నాయి. ఆయనే నేరుగా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారం ఇవ్వబోతున్నారు.కేసీఆర్ గురించి, ఆయన ఆలోచనల గురించి గతంలో ఉన్న సమాచారం సోషల్ మీడియాలో వస్తే గంటల్లో లక్షల వీక్షణలు వచ్చేవి. అది సెకండ్ హ్యాండ్ సమాచారానికే. ఇప్పుడు నేరుగా ఆయనే తన అభిప్రాయాలను చెబుతున్నారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా అసలైన సమాచారం నెటిజన్లకు తెలియబోతోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం మిస్ కమ్యూనికేషన్ కూడా కాబోలు కాబోలు ఇక నేరుగా రంగంలోకి దిగారు. గతంలో క్యాడర్ గురించి కేసీఆర్ ఏమనుకుంటున్నారో తెలిసేది కాదు. పైగా ఆయన ఎవ్వర్నీ కలువనే ప్రచారం సైతం సోషల్ మీడియాలో బాగా వైరలైంది. మంత్రులు కూడా ఆయన అపాయింట్‌మెంట్ కోసం వెయింటింగ్‌లో ఉండే వారని సోషల్‌మీడియాలో వైరి పక్షాలు బాగా ప్రచారం చేశాయి. ఇకనుంచి ఇలాంటి సత్యాసత్య సమాచారాలకు తావు లేకుండా ఏది నిజమో అదే సమాచారం నెటిజన్లకు చేరబోతున్నదని భావించాలి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత కేసీఆర్ నిరుత్సాహ పడలేదు. సరికదా చాలా వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగడం ప్రస్తుతం ఆయన చేస్తున్న పర్యటనలను చూస్తే అర్థమవుతుంది. గత పదేండ్లుగా మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలపై పడిన సరిగ్గా గురించి కేసీఆర్ చాలా లోతుగా ప్రజలకు వివరిస్తున్నారు. అంతేకాదు, ఇటీవల ప్రధాన స్రవంతికి చెందిన ఓ టీవీ ఛానెల్‌లో కేసీఆర్ ముఖాముఖి తర్వాత ఆయన తెలంగాణ సమస్యల సాధన పట్ల ఎంత పట్టుదలతో ఉన్నారో కూడా ప్రజలకు మరోసారి అర్థమైంది.ఆ రోజు ఆ ఛానల్‌లో వచ్చిన వీక్షకుల సంఖ్య చరిత్ర సృష్టించింది. ఈ సమాచార విప్లవం విస్తృతంగా వెల్లువెత్తుతున్న సందర్భంలో ఆయన యాక్టీవ్ రోల్ ప్లే చేయాలనుకుంటున్నారా. అందుకే పార్టీ ఆవిర్భావ దినోత్సవం... సోషల్ మీడియాలోకి కేసీఆర్ అరంగేట్రం ఒకేసారి జరిగాయి. ఆ నాడున్న మీడియా దాని ప్రభావం ఓ మోస్తరుగానే ఉండేది. కానీ నిక్కచ్చిగా ఉండేది. నేడు పరిస్థితి మారి పోయింది. ఎవ్వరూ నియంత్రించలేరు, నిర్దేశించనూ లేరు. నిజా నిజాలు క్షణాల్లో ప్రజల్లోకి వెళుతున్నాయి. అబద్ధాలు సైతం అంతే వేగంగా చక్కర్లు కొడుతున్నాయి.ఒకప్పటి ప్రింట్ మీడియా, తదనంతరం వచ్చిన ఎలక్ట్రానిక్ మీడియాలను వెనక్కినెట్టి ఇప్పుడు న్యూ మీడియా రాజ్యమేలుతోంది. ప్రధానంగా ఏ రాజకీయ పార్టీలు చూసినా తమకంటూ ఒక సోషల్ మీడియా వారియర్స్‌తో ఒక వింగ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. వారితో ప్రత్యేకంగా సమావేశాలు ఉంటాయి. ప్రజల్లోకి తమ ప్రభుత్వం లేదా పార్టీ విధానాలను ఎంత మేర తీసుకువెళ్లాలో చెప్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయి. ప్రధానంగా ఎన్నికల సమయంలో వాళ్లతో ప్రత్యేకంగా సమావేశమవుతూ దిశానిర్దేశం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే మాజీ మంత్రి కేటీఆర్ 'ఎక్స్' వేదికలో 4.5 మిలియన్ల ఫాలోవర్స్‌తో నిత్యం ట్వీట్లు చేస్తూ అగ్రస్థానంలో ఉండగా, అసదుద్దీన్ ఓవైసీ, హరీశ్‌రావు, కల్వకుంట్ల కవితలు రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరో స్థానంలో కొనసాగుతున్నారు. ఇలా రాజకీయ నాయకులందరూ సోషల్ మీడియాను కేంద్రంగా చేసుకొని ప్రత్యర్థులపై పంచులు, పదునైన మాటలతో అస్త్రాలను ఎక్కిస్తున్నారు. తాము చెప్పాలనుకున్న విషయాలను బహిర్గతం చేస్తున్నారు.తాజాగా కేసీఆర్ సోషల్ మీడియాను వేదికగా చేసుకోవడం పట్ల ఆయన అభిమానులు, ఫాలోవర్స్ సంబురంలో సాగుతున్నారు. చేసింది చెప్పుకోకపోవడం, చేయాలనుకున్నదాన్ని వివరించకపోవడం తప్పు అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ నడిచే దారిలోనే తాను నడవాలని భావించిన కేసీఆర్ నిర్ణయం పట్ల ఇటు పార్టీలో, అటు ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తున్నది. కోట్లాది మందిని ప్రభావితం చేసే కేసీఆర్

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

జగిత్యాల,రాబోయే పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామనీ, ప్రవర్తనా నియామవళి కోసం బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు ఫ్లయింగ్ స్కాడ్, వీడి యో వ్యూయింగ్ టీంలు ఉంటాయని, ఇవన్ని జిల్లా స్థాయిలో కూడా ఉంటాయన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. జిల్లాలో అసెంబ్లీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామనీ, అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికలను సైతం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలో 18మండలాలు మూడు లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్నాయన్నారు. నిజామాబాద్ పరిధిలో 9, పెద్దపల్లి 5, కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలు ఉన్నాయన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో సభలకు, సమావేశాలకు అనుమతులు ఇక్కడే ఇచ్చామనీ, కానీ ఇప్పుడు నిజామాబాద్, పెద్దపెల్లి, కరీంనగర్ జిల్లాల్లోనే అనుమతులు ఇస్తారని తెలిపారు. అనుమతులు ఆన్‌లైన్‌లోనే ఉంటాయనీ, వాటికి కావాల్సిన సమాచారం కలెక్టరేట్‌లో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఓటింగ్ సమయం నాటికి 48 గంటల వరకు ప్రచారం చేసుకునే వీలు ఉంటుందని, ఆ సమయం దాటిన తర్వాత ప్రచారం చేయరాదన్నారు. ఎన్నికల్లో ఓటర్లను తరలించడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకోరాదనీ, ప్రైవేటు ఆస్తులపై ప్రచారం చేయరాదని, ఒకవేళ చేసిన అ ఇంటి యాజమానిపై ఒప్పంద పత్రం తీసుకోవాలన్నారు. ప్రచారానికి సంబంధించి పాంప్లెట్స్, పోస్టర్లపైన ప్రింటింగ్ ప్రెస్ పేరు, అడ్రస్, ఫోన్ నంబర్‌తో పాటు, వాటిని ఎవరూ అచ్చు వేయించారో వారి పేరు కూడా ఉండాలన్నారు.ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అందరు పాటించాలన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు కుల, మతాల పరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. విమర్శలనేవి పథకాలపై మాత్రమే ఉండాలని, వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయరాదన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు తీయడానికి ప్రత్యేకంగా పోలీసులచే అనుమతి తీసుకోవాలన్నారు. ర్యాలీలు ఒకే రహదారి గుండా కావాలని ఇద్దరు, ముగ్గురు దరఖాస్తు చేసుకుంటే అటువంటి వాటికి ప్రత్యేక సమయాలను కేటాయించి, వారికి అనుమతి ఇస్తారన్నారు. ప్రచారం చేసే సమయం లో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు దేవాలయాలు, చర్చీలు, మసీదుల్లో ప్రచారం చేయరాదనీ, ఒక వేళ చేసిన అభ్యర్థులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో డైరీలు, క్యాలెండర్లు, దేవుడి చిత్రపటాలతో ప్రచారం చేయిస్తే నేరం కింద పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన హోర్డింగ్స్ వంటి వాటిని స్థానిక సంస్థల నుంచి అనుమతి తీసుకుని పెట్టుకోవాలన్నారు. వివిధ దినపత్రికలు, చానళ్లలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రకటనలు ఇవ్వరాదన్నారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారం చేయరాదన్నారు. ప్రచారాలకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్‌ను పరిశీలిస్తున్నామని అన్నారు.

# బంపర్ మెజార్టీ..

హైదరాబాద్,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు.

